WWW.DIGITAL.KERATAM.N
https://digital.keratam.in/
కెరటం
శుక్రవారం, 11 నవంబర్ 2022
పేజీలు : 08

# 'మోడీ గో బ్యాక్'

- మోడీ వచ్చేది తెలంగాణ ప్రజల మేలు కోసం కాదు
- వేజ్‌బోర్డ్‌ను కాలయాపన చేస్తూ కార్మికులకు కేంద్రం తీవ్ర అన్యాయం
- కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రధాని
- ప్రధాన మంత్రి మోడీ పర్యటన ను అడ్డుకోవాలి
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావు
- ఏరియాలలో భారీ ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

3



## నల్లబాడ్జీలతో సింగరేణి కార్మికుల నిరసన

**శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని జికె ఓసిలో బొగ్గు బావుల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మోడీ గో బ్యాక్ అనే నినాదాలతో చేస్తూ మాస్టర్ పడే సమయంలో కార్మికులందరికీ నల్ల బ్యాడ్జీలు పెడుతూ నిరసన తెలపడం జరిగింది. దీనికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లెవెన్ మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, పిట్ సెక్రటరీ నాగరాజు, ట్రెజరర్ గోపుకుమార్, సెంట్రల్ కమిటీ మెంబెర్ విప్లవ్, బ్రాంచ్ సెక్రటరీ భీముడు సదానందం, ప్రకాష్, గణేష్, కోళ్ల రమేష్, నక్క శ్రీను, పొశం శ్రీనివాస్, దరియా సింగ్, వసంత్, గోగ్గెలా శ్రీనివాస్, రామూర్తి, రవీందర్, లక్‌పతి, ఆఫీనుద్దీన్, రహేమాన్, టీబీజీకేఎస్ నాయకులు సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.





## హాకీ పోటీలను ప్రారంభించిన ఏరియా జిఎం

**శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా డబల్యూపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10.00 గంటలకు కొత్తగూడెం ఏరియా జి. ఎం. శ్రీ జక్కం రమేశ్, గౌతంపూర్ ప్రొ.జయశంకర్ గ్రౌండ్ నందు 2 రోజుల పాటు (10.11.2022 మరియు 11.11.2022) జరిగే కంపెనీ స్థాయి హాకీ పోటీలను ప్రారంబించడమ్ జరిగినది. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ గారు హాజరు అయినారు. దీనికి కొత్తగూడెం ఏరియా ఎస్. ఓ. టు జి.ఎం. మరియు డబల్యూపిఎస్ అండ్ జిఏ వైస్ ప్రెసిడెంట్ ఆర్.నారాయణ రావు అధ్యక్షత వహించినారు. కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్ మాట్లాడుతూ .... క్రీడాకారులు ఆటలు రెగ్యులర్‌గా ఆడడం వలన మంచి ఫిట్నెస్ ను మెరుగు పరచు కోవడమ్ జరుగుతుందని, కంపెనీ లెవెల్ హాకీ క్రీడలలో పాల్గొంటునటువంటి క్రీడాకారులందరూ మంచి క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని తదుపరి జరిగే కోల్ ఇండియా స్థాయి పోటీలో కూడా విజయం సాధించాలని కోరడం జరిగినది. **మిగతా 3లో...**




# బిసి సంక్షేమ శాఖలో అవినీతి

- దమ్మపేట బిసి హాస్టల్‌కు తాళాలు వేసి హాజరు
- కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరిపించాలి
- బీసీ సంక్షేమ శాఖ అధికారిని(డిడి) సస్పెండ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం




శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)

దమ్మపేట బిసి హాస్టల్‌కు తాళాలు వేసి హాజరు చూపుతున్న వార్డెన్ ఎక్కడికో వెళ్ళిపోయారనీ, విద్యార్థులకు భోజనం పెట్టడం లేదనీ,తప్పుడు హాజరు చూపి బిల్లు క్లెయిమ్ చేస్తున్నారనీ, దీనికి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సురేందర్ సహకరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం అన్నారు. ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గతంలో బిసి సంక్షేమ శాఖ అధికారి సురేందర్ విద్యార్థుల నోట్ పుస్తకాలు, బ్లాంకెట్, టవల్స్, ఇతర స్టేషనరీ దారి మళ్ళించారని విమర్శించారు. హాస్టల్ వార్డెన్లకు కొమ్ముకాస్తూ మెనూ పాటించకపోయినా చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. తప్పుడు పద్దతుల్లో బిల్స్ క్లెయిమ్ చేస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్ల అద్దెల చెల్లింపులపై విచారణ జరపాలని,ప్రైవేట్ కళాశాలలకు మేలు చేసేందుకు గతంలో జిల్లా కేంద్రంలో హాస్టల్ వేరొక చోటికి కలెక్టర్ అనుమతి లేకుండా తరలించారని అన్నారు. సమస్యల వలయంలో బిసి సంక్షేమ శాఖ హాస్టళ్లు కొట్టుమిట్టాడుతున్నాయని, వార్డెన్ల నుండి నెలవారీ కమీషన్లు తీసుకొని, మెనూ పాటించకపోయినా పట్టింపులు ఉండవన్నారు. బిసి సంక్షేమ శాఖలో టెండర్లు పిలవకుండా ప్రతీది చేతి ఖర్చులు చేస్తున్నారని అన్నారు. దీనిపై పూర్తి విచారణ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిపించాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం కోరారు.





## రైతుల నుండి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం...

**డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)

రైతుల నుండి ధాన్యం సేకరణకు సొసైటీ ద్వారా కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాల్వంచ తహసిల్దార్ రంగా ప్రసాద్ తో కలిసి కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ పరిధిలో పాల్వంచ మండలంలోని ప్రభాత్నగం (రెడ్డిగూడెం), కారేగట్టు, సోములగూడెం, సంగెం, దంతెలబోర తోపాటు పట్టణ పరిధిలోని గుడిపాడులలో మొత్తం 6 కేంద్రాలు గురువారం ప్రారంభించబడ్డాయన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధరణి ప్రకటించి, సొసైటీల ద్వారా కొనుగోలు చేయిస్తున్నదన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి, ప్రభుత్వం నిబంధనల మేరకు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ధాన్యం గ్రేడ్ ఏ రకం ధర 2060 రూాలు, సాధారణ రకం ధర 2040రూాలు గా నిర్ణయించిందన్నారు. రైతులందరూ ఒకేసారి కాకుండా వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు కూపన్ పొంది, నిర్ణయించిన తేదీనే ధాన్యం కేంద్రానికి తీసుకురావాలన్నారు. మండలంలోని రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రంగా ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి రవీంద్ర ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, వ్యవసాయ శాఖ అధికారి పి.శంభో శంకర్, ఏఈఓ టి.భాను, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సీఈఓ జి.లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### ఆసరా పింఛన్ కూడా సమయానికి అందించలేని

# చేతగాని టిఆర్ఎస్ ప్రభుత్వం


- బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్ని
- టీవీపీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగ సంకల్ప దీక్ష కరపత్ర ఆవిష్కరణ



శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)

తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) ఆధ్వర్యంలో ఈనెల 15వ తారీఖున కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ అడ్డాలో నిర్వహించనున్న దివ్యాంగ సంకల్ప దీక్ష( నిరాహారదీక్ష) కరపత్రాన్ని గురువారం బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పార్లమెంటులో ప్రవేశపెట్టి, బిల్ పాస్ చేయించిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ బిల్లు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, టిఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఉద్యోగావకాశాలు, ఉపాధిలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను ఏమాత్రం అమలు చేయడం లేదని దీంతో పట్టభద్రులైన దివ్యాంగులు నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారు. దివ్యాంగులు తమ డిమాండ్ల సాధనకై రోడ్డెక్కే దుస్థితి కల్పించిన ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తే సామాన్య ప్రజల పరిస్థితి అర్థం అవుతుందన్నారు. రెండు నెలలుగా దివ్యాంగులకు, వృద్దులకు ఇచ్చే ఆసరా పెన్షన్ కూడా అందించలేని చేతకాని ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. దివ్యాంగుల ఆదుకోలేని ప్రభుత్వం పాలించే హక్కును కోల్పోయిందన్నారు. మానవతా దృక్పథంతోనైనా వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటన్నారు. దివ్యాంగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ఈ నెల 15న కొత్తగూడెంలో దివ్యాంగుల చేపట్టిన దివ్యాంగ సంకల్ప దీక్షకు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, విజేపిసి చైర్మన్ సతీష్ గుండవునేని, సభ్యులు చాంద్ పాషా, నగేష్, వెంకటేశ్వర్లు, కళా బాబు రెడ్డి, రఫీ తదితరులు పాల్గొన్నారు.






## ఆర్‌సిహెచ్‌పిలో ఉద్యోగులకు మెడికల్ క్యాంప్

శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)

సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఆర్‌సిహెచ్‌పి నందు కొత్తగూడెం ఏరియా జీఎం. జక్కం రమేశ్ ఆదేశాల మేరకు ఉద్యోగుల కోసం మెడికల్ శిబిరాన్ని 3 రోజులు తేదీ 10.11.2022 నుండి 12.10.2022 వరకు నిర్వహించ బడుతుంది. దీనిలో భాగంగా గురువారం ఉదయం 7.30 గంటలకు ఆర్‌సిహెచ్‌పి నందు ఉద్యోగులకు మెడికల్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌సిహెచ్‌పి డిజిఎం వి.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ హాజరయ్యారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ అరుంధతి గారు మరియు వారి బృందం వారిచే ఆర్‌సిహెచ్‌పి నందు మెడికల్ కాంప్‌కు హాజరుయిన వారికి ఉచిత మధుమేహ, బిపి పరీక్షలు, శారీరక బరువు నిర్వహించటంతో పాటు వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వ్యాధుల నుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సల హాలు తెలియజేసి వారికి మందులను అందించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు ఈ నెల 16వరకు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమములో భాగంగా ఆర్‌సిహెచ్‌పి నందు నాణ్యతా జెండా ఎగుర వేసినారు. ఈ కార్యక్రమానికి ఆర్‌సిహెచ్‌పి డిజిఎం వి. వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ హాజరయ్యారు. అనంతరము నాణ్యతా ప్రమాణమును ఆర్‌సిహెచ్‌పి అధికారులతో, సిబ్బందితో ప్రమాణమును చేయించినారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఈ. ఈ. విశ్వేశ్వర రావు, డి.వై. (ఎస్.ఈ) అజ్మీర శ్రీనివాస్, పిట్ సెక్రెటరీ ఎం.డి. గౌస్, ఆఫీసు స్టాఫ్, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# 16 వరకు నాణ్యత వారోత్సవాలు

## జెండా ఆవిష్కరించి ప్రారంభించిన జి.ఎం జక్కం రమేశ్



**శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా లో బొగ్గు నాణ్యత వారోత్సవాలు 10.11.2022 నుండి 16.11.2022 వరకు జరుగు తున్నాయి. ఈ కార్యక్రమము క్వాలిటి మేనేజర్ మదన్ మోహన్ సారధ్యంలో గురువారం ఉదయం 10.00 గంటలకు కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్ ముఖ్య అతిదిగా విచ్చేసి జి.ఎం. ఆఫీసులో జెండా ఎగుర వేసినారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ పాల్గొన్నారు. అనంతరం వీరు మాట్లా డుతూ... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ యన్.శ్రీధర్, ఐఏఎస్, సారధ్యంలో మన సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి రవాణా, అన్నీ రంగాలలో కొత్త రికార్డులు సృష్టిస్తూ ముందుకు సాగుతున్నదని, దక్షిణ భారత దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన మన సింగరేణి, దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విధ్యుదుత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును గత 132 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదిం చుకొన్నదని, ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు ధీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఎంతో ఉన్నదని, ఏ సంస్థ కైనా దాని మనుగడ, పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదక తలతో పాటు ఉత్పత్తి అయిన వస్తు "నాణ్యత" పై ఆధారపడి ఉంటుందని తెలియజే సినారు. అనంతరం క్వాలిటి మేనేజర్ మదన్ మోహన్ నాణ్యత ప్రమాణమును జి.ఎం. ఆఫీసు అధికారులతో, సిబ్బందితో చేయించినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.ఎం ఆర్. నారాయణ రావు, ఏరియా ఎంజినీర్ రఘురామిరెడ్డి, ఏ.జి.ఎం.(సివిల్) సూర్యనా రాయణ, డిజిఎం సర్వే సదానందం, డిజిఎం సేఫ్టీ కోటి రెడ్డి, పర్సనల్ మేనేజర్ డి. కిరణ్ బాబు, ఫైనాన్స్ మేనేజర్ కె. మధుబాబు, అడిషినల్ మేనేజర్ ఎన్విరా న్మెంట్ సత్యనారాయణ, ఎస్.ఈ. పర్చేస్ బులి మాధవ్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి. సుధాకర్, రాగుల సంజీత్, నూతి శ్రీధర్, కనకదుర్గ, ఇతర అధికారులు, సిబ్బంధి పాల్గొన్నారు.






(మొదటిపేజీ తరువాయి....)

కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ మాట్లాడుతూ ..హాకీ ఆట చాలా గొప్ప ఆట అని 1936 లో ధ్యాన్ చంద్ అద్వైర్యములో ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించినామని, దీనికి సారి అయిన ప్రోత్సాహం లేఏక కొంత వెనుక బడినా మన సింగరేణికి వచ్చే సరికి, మణుగూరులో 2018-19 లో కోల్ ఇండియా లెవెల్లో హాకీ ఆటలో గెలవడము జరిగినదని, కొత్తగూడెం ఉత్పత్తి, ఉత్పాద కథలో, సంక్షేమ అభివృద్ధి పదకాలలో ముందు వరుసలో ఎలా గుంటామో అలాగే ఆటల్లో కూడా మొదటి వరుసలో ఉండాలని తెలియజేసినారు.

అనంతరం ఒలంపిక్ జెండాను ఆవిష్కరించారు. ఆ తరువాత 1. బెల్లంపల్లి అండ్ మందమర్రి 2. శ్రీరాంపూర్ 3. ఆర్జి-1 అండ్ ఆర్జి-2 4. ఆర్జి-3 అండ్ భూపాల పల్లి 5. యెల్లందు అండ్ మణుగూరు 6. కొత్తగూడెం అండ్ కార్పొరేట్ టీములు పాల్గొన్నాయి. వీరందరిని కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్, కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, ఎస్.ఓ. టు జి.ఎం.ఆర్. నారాయణ రావు, %జమీూా×% ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్ పరిచయము చేసుకున్నారు. కొత్తగూడెం, కార్పొరేట్, ఆర్జి-3, భూపాల్పల్లి 2-2 తో మ్యాచ్ డ్రా గా ముగిసింది. ఈ కార్యక్రమంలో %జమీూా×% ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి. సుధాకర్, వెల్ఫేర్ ఆఫీసర్ పి.వి.కె-5 అండ్ హనరరీ సెక్రెటరీ అజయ్, స్పోర్ట్స్ కో-ఆర్డినటర్ జి.రాజశేకర్, జనరల్ కాప్టెన్ కే.శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, మహేశ్, ఈశ్వర్ ఆర్గనైసర్లు మరియు కొత్తగూడెం ఏరియా క్రీడాకారులు పాల్గొన్నారు.

# 'మోడీ గో బ్యాక్'

- మోడీ వచ్చేది తెలంగాణ ప్రజల మేలు కోసం కాదు
- వేజ్‌బోర్డ్‌ను కాలయాపన చేస్తూ కార్మికులకు కేంద్రం తీవ్ర అన్యాయం
- కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రధాని
- ప్రధాన మంత్రి మోడీ పర్యటన ను అడ్డుకోవాలి
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావు
- సింగరేణి అన్ని ఏరియాలలో భారీ ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



**శామ్, నవంబర్10(కెరటం ప్రతినిధి)**

మోడీ వచ్చేది తెలంగాణ ప్రజల మేలు కోసం కాదని, తన రాజకీయం కోసమేనని, వేజ్‌బోర్డ్‌ను కాలయాపన చేస్తూ కార్మికులకు కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తోందని, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రధాని అవలంబిస్తున్నారని, ప్రధాన మంత్రి మోడీ పర్యటన ను అడ్డుకోవాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎరువుల కర్మకారాన్ని పున ప్రారంభించడానికి వస్తున్నా సందర్భంగా "మోడీ గో బ్యాక్ అంటూ" సింగరేణి అన్ని ఏరియాలలో నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, భారీ ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ప్రధాన మంత్రి రామగుండం పర్యటనను వ్యతిరేకిస్తూ "మోడీ గో బ్యాక్ అంటూ" నల్ల బ్యాడ్జలతో కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, జీ.కే ఓ.సి.పి, మరియు సత్తుపల్లి జె.వి.ఆర్.ఓ.సి.పి, కిష్టారం.ఓ.సి.పి, డిపార్ట్మెంట్ల లలో నిరసన తెలిపడం జరిగినది. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పర్యవేక్షణలో, ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా టిబిజికెఎస్ రాష్ట్రా అధ్యక్షులు బి.వెంకటరావు పాల్గొన్నారు. నల్ల బ్యాడ్జిల నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ రామగుండం పర్యటనలో ఎప్పుడో సంవత్సరం క్రితం ప్రారంభించబడి ఉత్పత్తి తీస్తున్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరిని ఓపెన్ చేయడానికి రావడం రాజకీయం చేయడానికి తప్ప తెలంగాణ ప్రజల మేలు కోసం కాదని కార్మికులకు తెలిపినారు. సింగరేణి లో నాలుగు బొగ్గు బ్లాకులను ప్రైవేట్ వారికీ అమ్మడం, 44 కార్మిక చట్టాలను తీసేసి (4)నాలుగు కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతున్నది, రెండు సంవత్సరాల నుండి వేజుబోర్డ్‌ను కాలయాపన చేస్తూ కార్మికులకు కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రధాన మంత్రి మోడీ పర్యటన ను అడ్డుకోవాలని, నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని కార్మికులను కోరినారు.

ఈ కార్యక్రమం లో11 మెన్ కమిటీ మెంబెర్ కాపు కృష్ణ,రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోపు కుమార్ స్వామి,పిట్ సెక్రెటరీలు చిలక రాజయ్య, ఎస్కే గౌస్, ఎం.డి సత్తార్ పాష, చెరిపల్లి నాగరాజు, శనిగరపు శంకర్, శనిగరపు కుమార్,కే.నటరాజ్,సుద్దాల నరసింగం, డి.శేఖర్బాబు, సెంట్రల్ కమిటీ పొదిల శ్రీనివాసరావు, విప్లవ రెడ్డి, మోహన్ రెడ్డి, జల్లి కిరణ్, కేశవరెడ్డి,గడప రాజయ్య, ఎం. కనకారావు,సకినాల సమ్మయ్య, కే.కుమార్, బోయపాటి నాగేశ్వరావు, కె.వి.రెడ్డి, జయరాజ్, పి.ఆర్.సి.రెడ్డి, సలిగంటి తిరుపతి, శ్రీమన్నారాయణ, చిరంజీవి,బి.గోపాల్, రమాకాంత్,చిలికి రాజేష్, వి. రాజేష్, శ్రీనివాస్, రమేష్, సాంబమూర్తి, శంకర్, కృష్ణ, వెజ్జాల శ్రీనివాస్, కొమురయ్య, హనోక్రాజ్, భాస్కర్, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

